క్లుప్తంగా

ఫిర్యాదులను పరిష్కరించండి



భూపాలపల్లి రూరల్: ప్రజల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని ఎస్పీ కిరణ్‌ఖరే అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజల నుంచి 11 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపించారు. వాటిని పరిశీలించి బాధితులకు సత్వర న్యాయంచేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదుల పురోగతిని తనకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు.

8న లోక్ అదాలత్

మొగుళ్లపల్లి: ఈనెల 8న జిల్లా కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై అశోక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోక్ ఆదాలతో స్నేహపూరిత వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోద యోగ్యమైన తీర్పు ద్వారా తుది పరిష్కారం పొందవచ్చాన్నారు. భార్యభర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదాలు, విడాకులు, పిల్లల మనోవర్తి, చెక్ బౌన్స్, భూవివాదాలు, అన్నిరకాల సివిల్ కేసులు, చట్టరీత్యా రాజీకీ అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసుల్లో సత్వర పరిష్కారాలను వ్యయ ప్రయాసాలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్లో పాల్గొనాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఈ నంబర్లను 87126 58126, 96033 96097, 87126 58147 సంప్రదించాలన్నారు.

‘విలువలతో కూడిన విద్యను అందిస్తాం’



కాళేశ్వరం: కాళేశ్వరంలో ‘మహదేవ్ వేదాంత్’ ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సోమవారం కరస్పాండెంట్ మంజులరెడ్డితో కలసి ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, దేవస్థానం మాజీ డైరెక్టర్ మెంగాని అశోక్ ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విలువతో కూడిన విద్యనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గందెసిరి మధుసూదన్, ఆర్ఎంపీ వైద్యుడు కీర్తి శంకర్, ఎల్ఐసీ అడ్వైజర్ సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



లక్ష్మీనర్సమ్మ (ఫైల్)

రేగొండ: మండలంలోని రేపాక గ్రామానికి చెందిన వెంగల లక్ష్మీనర్సమ్మ (105) సోమవారం మృతి చెందారు. లక్ష్మీనర్సమ్మకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం కాగా మనవళ్లు, మనవరాళ్లకు కూడా వివాహాలయ్యాయి. అంతా కలిసి దాదాపు 25 మంది సభ్యులుంటారు. కాగా స్వగ్రామంలో సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు.

మాజీ కార్మిక నాయకుడు..



చొక్కారావు(ఫైల్)

మంగపేట: మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీలో పర్మనెంటు కార్మికుడిగా ఉద్యోగం చేస్తు కార్మిక నాయకుడిగా పనిచేసిన చాతరాజు చొక్కారావు(60) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. బిల్ట్ ఫ్యాక్టరీ మూతపడిన అనంతరం ఆయన హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని మియాపూర్‌లో అతడి నివాసంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో సోమవారం చోటు చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని దేవయ్యకు చెందిన గేదె రోజు వారిలాగా మేతకు వెళ్లింది. ఈ క్రమంలో గ్రామంలోని అంజనేయస్వామి దేవాలయంలో సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తగిలి షాక్ గురై అక్కడిక్కడే మృతి చెందింది. సుమారుగా గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని దేవయ్య కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నత్తనడకన కొనుగోళ్లు!



కుప్ప పోసిన ధాన్యాన్ని చూపెడుతున్న రైతు



ధాన్యాన్ని చూపుతున్న రైతు

- కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం
- వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు

మల్హర్: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయించేందుకు రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. ఎన్నో కష్ట నష్టాలకు కోర్చి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఎంతో భారంగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయి. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 11, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఈ కేంద్రాల్లో 75 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. 40వేల కింటాళ్ల ధాన్యం రాశులు సెంటర్లలో దర్శనమిస్తున్నాయి. ధాన్యం ఆరబెట్టిన ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం తేమ కంటే తక్కువనే అవుతుందని అయినప్పటికీ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో కొనుగోలు కేంద్రంలో నాలుగు లారీలకు సరిపడా ధాన్యాన్ని తూకం వేస్తే కనీసం రోజుకు ఒక్క లారైనా రావడం లేదని సెంటర్ నిర్వాహకులు తెలుపుతున్నారు. అలాగే వర్షాలతో కూడా ధాన్యం సేకరణ జాప్యం జరుగుతుందని పేర్కొంటున్నారు.

వర్షాలతో ఇబ్బందులు

అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు భగభగ మనే ఎండలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతన్నకు సాయంత్రం ఆకాశంలో చోటు చేసుకుంటున్న మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. వారం రోజులుగా మండలంలో ఏదో ఒక్క చోట వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు ఒక్కసారిగా ఎక్కువైతే ధాన్యం నీటి పాలవుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కారణంగా కాంటాలు నిర్వహించిన బస్తాలు తడవడంతో మిల్లులకు తరలిన ధాన్యం నల్లబడిందనే కారణంతో మూడు లారీలను మిల్లర్లు వెనక్కి పంపించినట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి, మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

మిల్లుకు తరలించాలి



గత నెల 4న పొలం కోసి ధాన్యాన్ని సెంటర్‌లో ఆరబోశా. అదే నెల 22న ఉదయం ధాన్యం కాంటా వేశారు. సాయంత్రం మిల్లుకు తరలించక పోవడంతో రాత్రి కురిసిన వర్షంతో బస్తాలు తడిసాయి. మరోసారి ధాన్యన్ని ఆరబోసినా. కాగా మిల్లుకు వెళ్లిన లారీ సెంటర్‌కు రిటర్న్ వచ్చింది. దీంతో ధాన్యాన్ని మళ్లీ ఆరబోశా తేమ శాతం వచ్చి రోజులు గడుస్తున్న కాంట పెట్టడం లేదు. త్వరగా కాంటా నిర్వహించి మిల్లుకు తరలించాలి.

– మల్లన్న, రైతు, మల్హర్

నెల రోజులు గడిచాయి..



కొనుగోలు కేంద్రంలో 500 బస్తాల మేర ధాన్యాన్ని సెంటర్‌లో ఆరబోసి నెల రోజులు గడుస్తున్న నిర్వాహకులు కాంటా పెట్టడం లేదు. మ్యాచర్ వచ్చినప్పటికి లారీలు లేవని, హమలీలు లేరని రేపు, మాపు అంటు కాలం వెళ్లదీస్తున్నారే తప్ప ధాన్యం తూకం వేయడం లేదు. రోజు రోజుకు వస్తున్న వాతవరణ మార్పులతో కంటి మీద కనుకు లేకుండా చేస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడల్ల పనులు వదులు కోని ధాన్యం ఆరబోయడం, కుప్పులు చేయడం సరిపోతుంది.

– రాజిరెడ్డి, రైతు, మల్హర్

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న ఎస్సై ప్రసాద్

టేకుమట్ల: రైతులకు ఎవరైనా వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపుల్లోని స్టాక్ రికార్డులు, బిల్ బుక్కులను పరిశీలించారు. విత్తన డీలర్లు విత్తనాలను పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అమ్మకాలు చేయాలన్నారు. ధరల పట్టిక, స్టాక్ వివరాలు రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. వ్యాపారులు నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూలిన చెట్లను తొలగించిన పోలీసులు



చెట్లను తొలగిస్తున్న పోలీస్ సిబ్బంది

చిట్యాల: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివాన బీభత్సానికి పలు గ్రామాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల కష్టాలను తెలుసుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ సిబ్బందితో రోడ్లపై పడ్డ చెట్లను జేసీబీల సాయంతో తొలగించారు. అలాగే మండలంలోని కొత్తపేట, చల్లగరిగ గ్రామాల మధ్య సుమారు 15 చెట్లు విరిగి పడ్డాయి. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ఎస్సై శ్రావణ్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్లపై పడిన చెట్లను తొలగించి రెండు గ్రామాల మధ్య మార్గం సుగమం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వానాకాలం ప్రారంభమైనందున కూలిపోయే స్థితిలో ఉన్న చెట్ల కింద ప్రజలు ఉండవద్దని తెలిపారు. అలాగే తడిసిన విద్యుత్ స్తంభాలను తాకరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ లాల్‌సింగ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

టేకుమట్ల: మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ మజీ నాయకుడు మారేపల్లి మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బీజేపీ మండల అధ్యక్షుడు దేశెటి గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ చిలుక మహేందర్, బూత్ అధ్యక్షులు చిలుక రమేష్, మంద వెంకటేష్ నాయకులు కుమార్, ప్రణీత్, హరీష్ ఉన్నారు.

ఆర్థిక సాయం



బియ్యం అందజేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని దామెరవాయి గ్రామానికి చెందిన పూనెం కృష్ణ ఇటి పైకప్పు రేకులు ఇటీవల గాలిదుమారానికి లేచిపోయి పగిలిపోయాయి. వర్షకాలం రావడంతో ఇంటిపై రేకులు వేసుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో గ్రామస్తులు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు స్పందించి కృష్ణ కుటుంబానికి రూ. 5వేల నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి రాకేష్, ట్రస్ట్ సభ్యులు కార్తీక్, గ్రామస్తులు తిరుపతి, కృష్ణ, భిక్షపతి కోటేశ్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే పోరాటమే..

కాటారం: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పోరాటాలు తప్పవని బీజేపీ నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, ఆకుల శ్రీధర్, దుర్గం తిరుపతి హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ నాయకుడు చల్ల నారాయణరెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికార పార్టీలో ఉన్న నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలే తప్ప ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మెప్పు కోసం కాంగ్రెస్ నాయకులు గొంతులు చించుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అలాంటివి మానుకుంటే మంచిదన్నారు. అడ్డగోలు రీతిలో విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు డోలి అర్జయ్య, కల్వచర్ల రాజు, గంట అంకయ్య, గోగుల రాజేశ్, మంథని సునీల్, హనుమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ, ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలనే దాన్ని తాము స్వాగతిస్తున్నామని జిల్లా ధర్మసమాజ్ పార్టీ నాయకులు అన్నారు. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీతో పాటు, భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ చిత్రాన్ని ఈ చిహ్నంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వారు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కండె రవి, కోశాధికారి బొజ్జపల్లి మహర్షి, నాయకులు మల్యాల సాంబయ్య, బండారి దశరథం ఉన్నారు.

వృద్ధుడిని కాపాడిన పోలీసులు



కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

కాళేశ్వరం: భూపాలపల్లికి చెందిన ఈగల లక్ష్మీనారాయణ(85)అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడానికి సోమవారం మహదేవపూర్ మండలం కాళేశ్వరానికి వచ్చాడు. గోదావరి వద్ద తిరుగుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై భవానిసేన్ తన పోలీసు సిబ్బందితో వచ్చి వృద్ధుడిని కాపాడారు. పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి కుమారుడు కుమారస్వామికి సమాచారం అందించి అప్పగించారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఒకరికి గాయాలు



ప్రమాదానికి గురైన ఆటో

రేగొండ: లారీ, ఆటో ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళ్తున్న ఇసుక లారీ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బొమ్మకంటి రవికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డుపై పడిన చెట్టును తొలగించరా?



రహదారిపై పడిన చెట్టు

మహాముత్తారం: సోమవారం ఉదయం కురిసిన ఈదురు గాలుల వర్షానికి మండలంలోని కనుకునూర్ నుంచి ముకునూర్ వెళ్లే ప్రధాన రోడ్డుపై చెట్టు పడింది. సాయంకాలం వరకు కూడా చెట్టును తొలగించకపోవడంతో వాహనదారులతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తక్షణమే రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును అధికారులు తొలగించి రవాణాసౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాల ముగింపు



జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

భూపాలపల్లి రూరల్: బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపును పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ హాజరై పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అర్బన్ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. అలాగే పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పార్టీ నాయకులు కేక్ కట్‌చేశారు. ఆస్పత్రిలో పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య



ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

మంగపేట: ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోపాటు కమలాపురం, రాజుపేట, రమణక్కపేట తదితర గ్రామాల్లో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి కాలేజీ ఫలితాలతో కూడిన కరపత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు వేలాది రూపాయల విలువైన పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తామన్నారు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత బోధన చేస్తు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న తమ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, శ్రీనివాస్, రవీంద్ర నాయక్, చిరంజీవి, వందన, వైష్ణవి సిబ్బంది పాల్గొన్నారు.

మల్లారెడ్డి సేవలు మరువలేనివి



మల్లారెడ్డిని సన్మానిస్తున్న నాగజ్యోతి

ఏటూరునాగారం: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఏటూరునాగారానికి చెందిన తుమ్మ మల్లారెడ్డి పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను మరువలేనివని జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ములుగులోని పార్టీ కార్యాలయంలో మల్లారెడ్డిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తుమ్మ మల్లారెడ్డి 2001 నుంచి నేటి వరకు ఉద్యమకారుడిగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, పాలెపు శ్రీనివాస్, పోరిక గోవింద నాయక్, తాటి కృష్ణ, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గాదె శ్రీనివాస్, రామ సహాయం శ్రీనివాస రెడ్డి, మాదరి రామన్న, కోకిల మహేష్, తుక్కాని శ్రీనివాస్, ఈసం రామ్మూర్తి, కాకులమర్రి ప్రదీప్‌రావు, కావిరి చిన్నికృష్ణ, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, వావిలాల రాంబాబు, గుండేటి రాజు యాదవ్, కుర్బాన్ అలీ, యాదన్న రాజయ్య పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ములుగు రూరల్: రైతుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు లోడే శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో విత్తనాలు సరఫరా చేయాలన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నటువంటి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. రూ.రెండు లక్షల రుణమాఫీని ఈ సీజన్ కంటే ముందే రైతులకు చేయాలన్నారు. రుణమాఫీ చేయకపోవడం వలన రైతులు అప్పులకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గరకి వెళ్లి అప్పుల పాలయ్యే పరిస్థితి ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణాకర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో 2007–08 పదవ తరగతి విద్యార్థుల సోమవారం సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజ్‌మహ్మద్‌తో పాటు అప్ప ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు డిజిటల్ ప్రొజక్టర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, కృష్ణమూర్తి, భిక్షపతి, రాజమౌళి, మహ్మద్ సోఫీ, పూర్వ విద్యార్థులు అల్లం మౌనిక, గాజె శ్రావణి, అల్వాల శృతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రేగొండ: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మకంటి రవి గాయపడ్డాడు. దీంతో పరకాల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం పరామర్శించారు. డాక్టర్‌ను ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ కాంగ్రెస్ నాయకుడు బొట్ల రవి సామ్రాట్ ఉన్నారు.